కల్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ

మల్యాల, ఆగస్టు 13: ఆడబిడ్డ పెండ్లికి కానుకగా రాష్ట్ర ప్రభుత్వం కల్యాణలక్ష్మి పథకం ద్వారా ఆర్థిక సాయం అందజేస్తున్నదని చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం పేర్కొన్నారు. మండల కేంద్రంలోని రైతు వేదిక ఆవరణలో మంగళవారం ఆయన 13 మంది లబ్ధిదారులకు చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వ పథకాలు అర్హులందరికీ అందేలా చూస్తామని పేర్కొన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ మునీందర్, నాయకులు వెల్మ లక్ష్మారెడ్డి, ముత్యాల రాంలింగారెడ్డి, సతీశ్‌రెడ్డి, అల్లూరి రాజేశ్వర్‌రెడ్డి, సంత ప్రకాశ్‌రెడ్డి, ప్రతాప్, బత్తిని శ్రీనివాస్‌గౌడ్, ముత్యాల నరసింహారెడ్డి, దొంగ ఆనందరెడ్డి, నరసింహారెడ్డి, భూమయ్య, నల్ల తిరుపతిరెడ్డి, మిలటరీ శ్రీనివాస్, హరినాథ్, నక్క అనిల్, ఇమామ్ పాల్గొన్నారు.

మువ్వన్నెల జెండా ఎగురవేయాలి

జగిత్యాల, ఆగస్టు 13: ప్రతి ఇంటిపై మువ్వన్నెల జెండా ఎగురవేయాలని బీజేపీ నాయకుడు రవీందర్ రెడ్డి పిలుపు నిచ్చారు. హర్ ఘర్ తిరంగా కార్యక్రమంలో భాగంగా మంగళవారం ఆయన పట్టణంలోని సర్దార్ వల్లబాయ్ పటేల్ విగ్రహానికి పూలమాలలు వేశారు. బీజేపీ నాయకులు రాజు, రవీందర్, లింగంపేట శ్రీనివాస్, అంకర్ సుధాకర్, చీటి చంద్రశేఖర్ రావు, వీరబత్తిని అనిల్, శంకర్, లక్ష్మారెడ్డి, సురేశ్, గాజోజు సంతోష్, జిత్తవేని అరుణ్, బిట్టు, పరందాము, వికాస్ రావు, పదం మహేందర్, జ్ఞానేశ్వర్, ఎర్ర శ్రీను, నాగరాజు, భార్గవ్, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థుల కోసం ఆటో ఏర్పాటు

జగిత్యాల రూరల్, ఆగస్టు 13: తాటిపల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని తుర్కాశీనగర్‌లో సుమారు 25 మంది విద్యార్థులు నాలుగు కిలోమీటర్ల దూరంలో ఉన్న పాఠశాలకు నడుచుకుంటూ వెళ్తున్నారు. కాగా, విషయం తెలుసుకున్న ఎంపీవో కందుకూరి రవిబాబు మంగళవారం రూ. 3 వేలు చెల్లించి ఆటో సదుపాయం కల్పించారు.

ప్రజా సంక్షేమానికి కృషి చేస్తా

- కోరుట్ల ఎమ్మెల్యే సంజయ్ కల్వకుంట్ల
- లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

ముత్యంపేటలో లబ్ధిదారుకు సీఎంఆర్ఎఫ్ చెక్కు అందజేస్తున్న ఎమ్మెల్యే సంజయ్ కల్వకుంట్ల

మల్లాపూర్, ఆగస్టు 13: ప్రజల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తానని కోరుట్ల ఎమ్మెల్యే సంజయ్ కల్వకుంట్ల పేర్కొన్నారు. మండలంలోని ముత్యంపేట, చిట్టాపూర్, గుండంపల్లి, సాతారం, రేగుంట, గొర్రెపల్లి, వీవీరావుపేట, మల్లాపూర్ గ్రామాల్లో మంగళవారం ఆయన పర్యటించారు. ఆయా గ్రామాల్లో పలువురికి సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేశారు. మల్లాపూర్‌లో మల్లికార్జునస్వామి ఆలయ నిర్మాణానికి టీటీడీ నిధులు రూ. 10 లక్షలు మంజూరు కాగా, ప్రొసీడింగ్ పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సంజయ్ కల్వకుంట్ల మాట్లాడుతూ, గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనకు తన వంతు కృషి చేస్తానని తెలిపారు. సీజనల్ వ్యాధుల దృష్ట్యా గ్రామాల్లో పారిశుధ్యం లోపించకుండ తగిన జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ సందిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, సింగిల్‌విండో మాజీ చైర్మన్ కాటిపల్లి ఆది రెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కదుర్క నర్సయ్య, మాజీ వైస్ ఎంపీపీ గౌరు నాగేశ్, బీఆర్ఎస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

వెంకట్రావుకు పరామర్శ

కోరుట్ల, ఆగస్టు 13: పట్టణానికి చెందిన జిల్లా రైతు బంధు సమితి మాజీ అధ్యక్షుడు చీటి వెంకట్రావు మణికట్టుకు శస్త్ర చికిత్స చేయించుకోగా మంగళవారం ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కల్వకుంట్ల, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు పరామర్శించారు. నాయకులు బాబా, రాజ్ కుమార్, గంగాధర్, తదితరులున్నారు.

మాజీ ఎమ్మెల్యే పరామర్శ

కొడిమ్యాల, ఆగస్టు 13: మండల కేంద్రానికి చెందిన జల్ల శ్రీహరి, కొండాపూర్ గ్రామానికి చెందిన ఎలగుర్తి శంకర్ ఇటీవల మృతిచెందగా, బాధిత కుటుంబ సభ్యులను మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ మంగళవారం పరామర్శించారు. ఆయన వెంట బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు పులి వెంకటేశం, మాజీ సర్పంచ్ పునుగోటి కృష్ణారావు, నాయకులు అంకం రాజేశం, కొత్తూరి స్వామి, పర్లపల్లి ప్రభుదాస్, అజ్జు, సల్మాన్, మల్యాల మహిపాల్, ఐలయ్య, రాజేందర్‌గౌడ్, చంద్రమోహన్, మల్లయ్య, రాజ్‌కుమార్, మహేశ్, తదితరులున్నారు.

స్థల పరిశీలన

రాయికల్, ఆగస్టు 13: సింగారావుపేట గ్రామంలోని హనుమాన్ ఆలయ ఆవరణలో భజన మందిరం నిర్మాణానికి మంగళవారం ఎమ్మెల్యే సంజయ్ కుమార్ స్థలాన్ని పరిశీలించారు. మున్సిపల్ చైర్మన్ హనుమాండ్లు, నాయకులు రాంచందర్ రావు, శ్రీనివాస్, అచ్యుత్ రావు ఉన్నారు.

రేషన్ బియ్యం పట్టివేత

కోరుట్ల, ఆగస్టు 13: పట్టణంలోని బాలాజీ రోడ్డు సమీపంలో గల గణేశ్ రైస్ మిల్లులో అక్రమంగా నిల్వ ఉంచిన రేషన్ బియ్యాన్ని సీసీఎస్ పోలీసులు మంగళవారం పట్టుకున్నారు. పక్కా సమాచారంతో సీసీఎస్ సీఐ లక్ష్మీనారాయణ, కోరుట్ల ఎస్ఐ కిరణ్‌కుమార్ ఆధ్వర్యంలో రైస్ మిల్లులో తనిఖీ చేపట్టారు. 352.2 క్వింటాళ్ల పీడీఎస్ బియ్యాన్ని స్వాధీనం చేసుకుని, కేసు దర్యాప్తు చేస్తున్నట్టు పోలీసులు తెలిపారు.

అంజన్న ఆలయంలో భక్తుల రద్దీ

మల్యాల, ఆగస్టు 13: కొండగట్టు ఆంజనేయస్వామి సన్నిధానంలో మంగళవారం భక్తుల రద్దీ నెలకొంది. కాగా, ఆలయ ఈవో రామకృష్ణారావు, ఏఈవో వైరాగ్యం అంజయ్య భక్తుల రద్దీని బట్టి ఆలయ సిబ్బందికి సమాచారం చేరవేయడంతో ఎలాంటి ఇబ్బందులు ఏర్పాట్లు చేశారు. కార్యక్రమంలో ఆలయ పర్యవేక్షకుడు హరిహరనాథ్, ఇన్‌స్పెక్టర్లు శ్రీనివాస్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

సొంతగూటికి బీఆర్ఎస్ నాయకుడు

సాయికి కండువా కప్పి బీఆర్ఎస్‌లోకి ఆహ్వానిస్తున్న జిల్లా అధ్యక్షుడు విద్యాసాగర్‌రావు, జడ్పీ మాజీ చైర్‌పర్సన్ వసంత

జగిత్యాల రూరల్, ఆగస్టు 13: జగిత్యాల రూరల్ మండలం అంతర్గాం గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకుడు విరవేణి సాయి తిరిగి సొంతగూటికి వచ్చాడు. సాయి బీఆర్ఎస్‌లో ఏండ్లపాటు పనిచేశాడు. అసెంబ్లీ ఎన్నికలకు ముందు కాంగ్రెస్‌లో చేరాడు. అయితే ఇటీవలి కాలంలో ఆ పార్టీ విధానాలు నచ్చక తిరిగి మంగళవారం బీఆర్ఎస్‌లో చేరగా, పార్టీ జిల్లా అధ్యక్షుడు కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు కండువా కప్పి ఆహ్వానించారు. కార్యక్రమంలో జడ్పీ మాజీ చైర్‌పర్సన్ దావ వసంత, మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఆసిఫ్, జగిత్యాల రూరల్ మండల బీఆర్ఎస్ ఉపాధ్యక్షుడు గంగారెడ్డి పాల్గొన్నారు.

ఎమ్మెల్యే పరామర్శ

జగిత్యాల రూరల్, ఆగస్టు 13: జగిత్యాల రూరల్ మండలం తాటిపల్లి గ్రామానికి చెందిన నాడెం శంకర్ ఇటీవల ప్రమాదవశాత్తు గాయపడగా, మంగళవారం ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ పరామర్శించి, ఆరోగ్య వివరాలు అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో నాయకులు పాల్గొన్నారు.

రైతులకు అవగాహన

సారంగాపూర్, ఆగస్టు 13: సారంగాపూర్, బీర్‌పూర్ మండలాల్లోని రైతు వేదికల ఆవరణలో మంగళవారం రైతునేస్తం కార్యక్రమంలో భాగంగా వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పంటలకు సంబంధించి వివిధ అంశాలపై రైతులకు అవగాహన సమావేశాలు నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యవసాయ శాస్త్రవేత్తలు విత్తనాలు, చిరుదాన్యాల పంట నిర్వహణ పద్ధతులు, పంట ఉత్పత్తిలో పురుగు మందుల అవశేషాలు తగ్గించుకోవడానికి తీసుకోవాల్సిన మెలకువలు, తదితర అంశాలపై రైతులకు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అవగాహన కల్పించారు. ఏవోలు తిరుపతి నాయక్, అనూష, ఏఈవోలు వెంకటేశ్, ఆంజనేయులు, శిరీష, సందీప్, ఆదర్శ రైతులు పాల్గొన్నారు.

నర్సన్న సన్నిధిలో విప్ పూజలు

ధర్మపురి, ఆగస్టు 13: ధర్మపురి లక్ష్మీనరసింహస్వామి వారిని మంగళవారం ప్రభుత్వ విప్, ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ దర్శించుకొని, ప్రత్యేక పూజలు చేశారు. ఆలయానికి చేరుకున్న లక్ష్మణ్‌కుమార్‌కు ఆలయ సిబ్బంది ఘన స్వాగతం పలికారు. ప్రధాన ఆలయంతో పాటు అనుబంధ ఆలయాల్లో పండితులు మంత్రోచ్చరణలతో ప్రత్యేక పూజలు నిర్వహించి, ఆశీర్వదించారు. కార్యక్రమంలో వేదపండితుడు బొజ్జ రమేశ్‌శర్మ, అర్చకుడు రమణయ్య, సూపరింటెండెంట్ కిరణ్‌కుమార్, సీనియర్ అసిస్టెంట్ అలువాల శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

దుకాణాల వేలం

మల్యాల, ఆగస్టు 13: మల్యాలలోని పలు దుకాణాలతో పాటు తైబజార్ నిర్వహణకు వేలం పాట నిర్వహించినట్లు మండల ప్రత్యేకాధికారి, డీఏవో వాణి తెలిపారు. తైబజార్‌ను దొంతరవేని శేఖర్ రూ. 2,30,500, వాటర్ ప్లాంట్‌ను సంత జలందర్‌రెడ్డి రూ. 1,15,500, 9 దుకాణా సముదాయాలను రూ. 5,70,780కి దక్కించుకున్నట్లు పేర్కొన్నారు.

ఉద్యోగోన్నతి కల్పించాలి

మేడిపల్లి, ఆగస్టు 13: జీవోఎంఎస్ నంబర్ 11, 12ను సవరణ చేసి బీఈడీ అర్హత కలిగిన సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయులకు ఎల్ఎఫ్ఎల్ ప్రధానోపాధ్యాయులుగా ఉద్యోగోన్నతి కల్పించాలని పీఆర్‌టీయూ (టీఎస్) జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు యాల్ల అమర్నాథ్‌రెడ్డి, బోయినపెల్లి ఆనందరావు కోరారు. మేడిపల్లి మండల కేంద్రంతోపాటు మండలంలోని కట్లకుంట, పోరుమల్ల, కొండాపూర్, దమ్మన్నపేట, కల్వకోట, భీమారం మండల కేంద్రంతోపాటు మండలంలోని వెంకట్రావుపేట, గోవిందారం, మన్నెగూడెంలోని జడ్పీ ఉన్నత పాఠశాలల్లో మంగళవారం పీఆర్‌టీయూటీఎస్ సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు పది వేల ఎల్ఎఫ్ఎల్ హెచ్ఎం ఉద్యోగాలు మంజూరు చేయాలన్నారు. కార్యక్రమంలో పీఆర్‌టీయూటీఎస్ మండలాధ్యక్షుడు వడ్లగట్ట రాజేందర్, ప్రధాన కార్యదర్శి బర్ల గంగాధర్, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు చంద్ర ప్రకాశ్‌రెడ్డి, జిల్లా బాధ్యులు మచ్చ రాజశేఖర్, రాజేందర్‌రెడ్డి, మల్లేశం, శ్రీనివాస్, ప్రవీణ్, ఆసీఫ్‌ఖాన్, అనిల్‌రావు తదితరులు పాల్గొన్నారు.

సారంగాపూర్, ఆగస్టు 13: ఎస్జీటీలకు ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు హక్కు కల్పించాలని రాష్ట్ర ఆడిట్ కమిటీ సభ్యుడు రఘుపతి యాదవ్ పేర్కొన్నారు. బీర్‌పూర్ మండలంలోని ప్రభుత్వ పాఠశాలల్లో పీఆర్టీయూ ఆధ్వర్యంలో మంగళవారం సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో సంఘం నాయకులు, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

పెరటి కోళ్ల పంపిణీ

మేడిపల్లి, ఆగస్టు 13: మండలంలోని కట్లకుంట, పోరుమల్ల గ్రామాల్లో మహిళా సంఘాల సభ్యులకు కోరుట్ల పశువైద్య కళాశాల, పీవీ నరసింహారావు తెలంగాణ విశ్వవిద్యాలయం, భారత వ్యవసాయ పరిశోధన మండలి న్యూఢిల్లీ వారి సహకారంతో పెరటి కోళ్లు, దాణా, నీటి బుట్టలను పశువైద్య కళాశాల అసోసియేట్ డాక్టర్ దాసరి శ్రీనివాస్, మాజీ ఎంపీటీసీ సురకంటి విజయ, ఎస్ఎన్‌రెడ్డి పంపిణీ చేశారు. పెరటికోళ్ల పెంపకంపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ప్రోగ్రామ్ కన్వీనర్ రాంబాబు, డాక్టర్లు ఏకారం, దైదకృష్ణ, అనిల్, వినయశ్రీ, రైతులు, నాయకులు పాల్గొన్నారు.

కార్యవర్గం ఎన్నిక

వంశీవర్ధన్‌ను శాలువాతో సత్కరిస్తున్న ఎంపీడీవో స్వరూప

కొడిమ్యాల, ఆగస్టు 13: పంచాయతీ కార్యదర్శుల సంఘం మండల కార్యవర్గాన్ని మంగళవారం ఎన్నుకున్నారు. గౌరవాధ్యక్షులుగా సంగినేని రామకృష్ణారావు, స్వామి, అధ్యక్షుడిగా వంశీవర్ధన్, ఉపాధ్యక్షుడిగా మహేశ్, ప్రధాన కార్యదర్శిగా శేఖర్, కోశాధికారిగా శ్రీలత ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ఎంపీడీవో ఇనుగొండ స్వరూపను మర్యాదపూర్వకంగా కలవగా శాలువాతో సత్కరించారు. కార్యక్రమంలో ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు, తదితరులు పాల్గొన్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేత

మేడిపల్లి, ఆగస్టు 13: మేడిపల్లి మండలం కట్లకుంట గ్రామానికి చెందిన జాల మల్లయ్య, జాల దివ్యకు సీఎంఆర్ఎఫ్ ద్వారా ఆర్థిక మంజూరు కాగా, మంగళవారం నాయకులు చెక్కులు అందజేశారు. కాగా, సీఎంఆర్ఎఫ్ ద్వారా ఆర్థిక సాయం మంజూరు చేసిన సీఎం రేవంత్‌రెడ్డితో పాటు ఇందుకు కృషి చేసిన మంత్రి పొన్నం ప్రభాకర్‌గౌడ్, ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్‌కు లబ్ధిదారుల కుటుంబసభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. కాంగ్రెస్ మండల ప్రధాన కార్యదర్శి చేపూరి నాగరాజు, నాయకులు గడ్డం జలంధర్‌రెడ్డి, గడ్డం శ్రీనివాస్‌రెడ్డి, నల్ల భూమారెడ్డి, శ్రీపతి దామోదర్, మామిడి తిరుపతిరెడ్డి, గంగాధర్, ప్రవీణ్‌రెడ్డి, నారాయణరెడ్డి, సంతోష్‌రెడ్డి, శ్రీనివాస్‌గౌడ్, రాజన్న తదితరులు పాల్గొన్నారు.

కథలాపూర్, ఆగస్టు 13: దుంపేట గ్రామానికి చెందిన తీగల పెద్ద జలపతికి రూ. 18 వేలు, సుద్దాల రాముకు రూ. 27 వేలు సీఎంఆర్ఎఫ్ ద్వారా ఆర్థిక సాయం మంజూరైంది. కాగా, లబ్ధిదారులకు నాయకులు చెక్కులు అందజేశారు. కార్యక్రమంలో నాయకులు కాయితి నాగరాజు, ఆకుల సంతోష్, తీగల నరేశ్, రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

కేడీసీసీబీ డీసీవో, మేనేజర్‌కు వినతి

కొడిమ్యాల, ఆగస్టు 13: మండలంలోని పూడూర్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో జరిగిన అవకతవకలపై విచారణ చేపట్టాలని సంఘం డైరెక్టర్ బండ నర్సింహారెడ్డి మంగళవారం డీసీవో రఘువరన్, కొడిమ్యాల కేడీసీసీబీ మేనేజర్ రజితకు వినతి పత్రం అందజేశారు. సహకార సంఘం పరిధిలోని తిప్పాయిపల్లి గ్రామంలో సొసైటీ నిధులతో నిర్మిస్తున్న గోదాం ఆవరణలో 100 ఫీట్ల బోరు వేసి 200 ఫీట్లు వేసినట్లు రికార్డులో నమోదు చేసి, రూ. లక్షా 75 వేలు సొసైటి డబ్బులు డ్రా చేసినట్లు వినతి పత్రంలో పేర్కొన్నారు. గోదాం నిర్మాణంలో బారీగా అవినీతికి పాల్పడుతున్నారని విన్నవించారు.

లాడ్జిలో వ్యాపారి ఆత్మహత్య

మెట్‌పల్లి, ఆగస్టు 13: పట్టణంలోని పెట్రోల్ బంక్ సమీపంలో గల ఓ లాడ్జిలో నిజామాబాద్ జిల్లా బోధన్ పట్టణానికి చెందిన రాజేశ్ అనే వ్యాపారి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. రాజేశ్ సోమవారం రాత్రి లాడ్జిలో ఓ గదిని అద్దెకు తీసుకున్నాడు. కాగా, ఉదయం గది తలుపులు తెరవకపోవడంతో నిర్వాహకులు స్థానిక పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు అక్కడికి చేరుకొని తలుపులు తెరిచి చూసేసరికి ఉరేసుకొని కనిపించాడు. అతని వద్ద దొరికిన సూసైడ్ నోట్ ఆధారంగా అప్పులు తీసుకున్న వారు తిరిగివ్వకపోవడంతో ఆర్థికంగా ఇబ్బందులకు లోనై ఉరేసుకున్నట్లు పోలీసులు తెలిపారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పేర్కొన్నారు.

జర్నలిస్టుల అర్ధనగ్న నిరసన

జగిత్యాల, ఆగస్టు 13: తమకు ఇండ్ల స్థలాలు కేటాయించాలని జర్నలిస్టులు పట్టణంలోని ఆర్డీవో ఆఫీసు ఎదుట చేపట్టిన దీక్ష కొనసాగుతున్నది. కాగా, మంగళవారం జర్నలిస్టులు చెవిలో పూలు పెట్టుకొని, స్థానిక తహసీల్ చౌరస్తా నుంచి పాత బస్టాండ్ వరకు అర్ధనగ్న ప్రదర్శన చేపట్టారు. కార్యక్రమంలో జర్నలిస్టుల సంఘం జిల్లా అధ్యక్షుడు శ్రీనివాసరావు, జర్నలిస్టులు పన్నాల కమలాకర్ రెడ్డి, కొత్తూరి మహేశ్ కుమార్, మధుసూదన్, జహీరొద్దీన్, బండ స్వామి, సంపూర్ణాచారి, హరికృష్ణ, చింత లక్ష్మణ్, లక్ష్మారెడ్డి, కడార్ల రంజిత్, శ్రీనివాస్, నరేశ్, తదితరులు పాల్గొన్నారు.

జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు కేటాయించాలి

జగిత్యాల, ఆగస్టు 13: జిల్లా కేంద్రంలో జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు కేటాయించాలని తెలంగాణ ఆల్ సీనియర్ సిటీజన్స్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి, జిల్లా అధ్యక్షుడు హరి అశోక్‌కుమార్ ఆధ్వర్యంలో అసోసియేషన్ ప్రతినిధులు మంగళవారం సీఎం రేవంత్ రెడ్డి, రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డికి పోస్టు కార్డులపై రాసి పంపారు. ఇక్కడ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గౌరిశెట్టి విశ్వనాథం, తదితరులు పాల్గొన్నారు.

అవయవదానం.. గొప్ప కార్యం

జగిత్యాల, ఆగస్టు 13: అన్నిదానాల్లో కెల్లా అవయవదానం మిన్న అని, గొప్ప కార్యమని, ఎంతో మందికి కొత్త జీవితాన్ని ఇస్తుందని జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమా ర్ పేర్కొన్నారు. ప్రపంచ శరీర, అవయవ దాన దినోత్సవం సందర్భంగా మంగళవారం రోటరీ క్లబ్ జగిత్యాల సెంట్రల్ ఆధ్వర్యంలో ధరూర్ క్యాం పులోని ఎమ్మెల్యే క్వార్టర్స్‌లో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా పట్టణానికి చెందిన కస్తూరి లక్ష్మణ్– గంగమ్మ దంపతులు తమ మరణానంతరం శరీర దానాన్ని చేస్తున్నట్లుగా ప్రకటించగా, ఎమ్మెల్యే వారిని అభినందించారు. ఇక్కడ జగిత్యాల మున్సిపల్ చైర్‌పర్సన్ జ్యోతి, మాజీ లైబ్రరీ డైరెక్టర్ సుధాకర్, మంచాల కృష్ణ, శ్రీనివాస్, టీవీ సూర్యం పాల్గొన్నారు.

బీజేవైఎం నాయకుల ముందస్తు అరెస్టు

మారుతీనగర్/ఇబ్రహీంపట్నం, ఆగస్టు, 13: మెట్‌పల్లి మండలం పెద్దాపూర్ గురుకుల పాఠశాలకు మంగళవారం ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క వచ్చిన నేపథ్యంలో పోలీసులు విద్యార్థి సంఘాల నాయకులను ముందస్తుగా అరెస్టు చేశారు. బీఆర్ఎస్‌వై కోరుట్ల నియోజకవర్గ నేత ఒజ్జెల శ్రీనివాస్, బీజేవైఎం పట్టణాధ్యక్షుడు ఆర్మూర్ రంజిత్, ఏబీవీపీ నాయకులు కోరుట్ల రాజు, కలికోట శ్రీకాంత్, మంగళపెల్లి మారుతితో పాటు పలువురు నాయకులను అరెస్టు చేసి మెట్‌పల్లి పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. ఇబ్రహీంపట్నం మండలంలో బీజేవైఎం నాయకులు బోర నవీన్, పుస్తె మహేందర్, గంగుల మనోజ్‌ను అరెస్టు చేసి స్టేషన్‌కు తరలించారు.

విద్యార్థులకు టై, బెల్టుల ప్రదానం

ధర్మపురి రూరల్, ఆగస్టు 13: తుమ్మెనాల గ్రామానికి చెందిన చిట్టనోజు భాస్కరాచారి ముప్కాల్ ఎస్ఐగా విధులు నిర్వహిస్తున్నాడు. కాగా, స్వగ్రామమైన తుమ్మెనాల ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు టై, బెల్టులతో పాటు ఐడీ కార్డులను ముద్రించి మంగళవారం తన తండ్రి నర్సయ్య చేతుల మీదుగా అందజేశారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు కాశెట్టి శ్రీనివాస్, ఉపాధ్యాయురాలు సముద్రాల శిరీష తదితరులు పాల్గొన్నారు.

పాడిగేదెల పెంపకంపై అవగాహన

జగిత్యాల రూరల్/సారంగాపూర్/ పెగడపల్లి, ఆగస్టు 13: మండల కేంద్రంలోని ఐకేపీ కార్యాలయ ఆవరణలో మండలంలోని మహిళా సంఘాల సభ్యులకు పాడి గేదెల పెంపకంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. మండల పశువైద్యాధికారి సునీల్ మాట్లాడుతూ, పాడి గేదెల పెంపకంపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఏపీఎం రాజయ్య, సీసీలు, తదితరులు పాల్గొన్నారు. పెగడపల్లి మండల సమాఖ్య కార్యాలయంలో మహిళా సంఘాల సభ్యులకు పాడి గేదెలు, పెరటి కోళ్ల పెంపకంపై పశువైద్యాధికారి కోటేశ్వరరావు అవగాహన కల్పించారు. జగిత్యాల రూరల్ మండలంలో మహిళా సంఘాల సభ్యులకు పాడి గేదెలు, నాటు కోళ్ల పెంపకంపై మండల పశువైద్యాధికారులు నరేశ్ రెడ్డి, హిమజ అవగాహన కల్పించారు. ఐకేపీ ఏపీఎం గంగాధర్, సీసీలు గంగారం, రవీందర్, శ్రీనివాస్, మరియా, గంగాభవానీ, సునీత, తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ నిర్ణయం హర్షణీయం

కోరుట్ల, ఆగస్టు 13: పెద్దాపూర్ గురుకుల పాఠశాలలో మృతి చెందిన విద్యార్థుల కుటుంబాలను ఆదుకునేందుకు ప్రభుత్వం ముందుకు రావడం హర్షణీయమని ప్రజా సంఘాల జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు పేట భాస్కర్ పేర్కొన్నారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ, చిన్నారుల కుటుంబాలకు రూ. ఐదు లక్షల చొప్పున పరిహారం, ఉద్యోగం కల్పిస్తామని హామీ ఇచ్చిన డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్కకు కృతజ్ఞతలు తెలిపారు. ఇక్కడ కాంగ్రెస్ నాయకులు అల్లూరి మహేందర్ రెడ్డి, కొంతం రాజం, అన్నం అనిల్, ఎలిశెట్టి గంగారెడ్డి, పసుల కృష్ణ ప్రసాద్, ఇట్యాల రాజేందర్, గొరుమంతుల ప్రవీణ్, శనిగరపు రాజేశ్ ఉన్నారు.

నేడు వాహనాల వేలం పాట

ధర్మపురి, ఆగస్టు 13: ధర్మపురి ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో వివిధ నేరాల్లో పట్టుకున్న ద్విచక్ర వాహనాలకు బుధవారం వేలం పాట నిర్వహించనున్నట్లు ఎక్సైజ్ సీఐ మహేందర్‌సింగ్ తెలిపారు. జిల్లా ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ ఆదేశాల మేరకు బుధవారం ఉదయం 11 గంటలకు వేలం నిర్వహించనున్నట్లు వివరించారు.

చికిత్స పొందుతూ ఒకరి మృతి

మెట్‌పల్లి రూరల్, ఆగస్టు 13: మండలంలోని ఆత్మనగర్‌కు చెందిన వేములవాడ రాజు(38) అప్పుల బాధతో సోమవారం ఇంట్లో ఉరేసుకొని ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. కరీంనగర్‌లోని దవాఖానకు తరలించగా, చికిత్స పొందుతూ మంగళవారం మృతి చెందినట్లు కుటుంబసభ్యులు తెలిపారు.

సహస్ర నామ పారాయణ పుస్తకాల పంపిణీ

కోరుట్ల, ఆగస్టు 13: పట్టణంలోని విఘ్నేశ్వరాలయంలో శ్రావణ మాసం మంగళవారం పురస్కరించుకొని ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు గణపతి సహస్ర నామ పారాయణ పుస్తకాలను అందజేశారు. ఇక్కడ ఆలయ కమిటీ ప్రతినిధులు సురేశ్, తదితరులున్నారు.

విద్యార్థులు మూఢనమ్మకాలను వీడాలి

ఇబ్రహీంపట్నం, ఆగస్టు 13: విద్యార్థులు మూఢనమ్మకాలను వీడాలని, సైన్స్‌తోనే సమాజాభివృద్ధి సాధ్యమని భారత నాస్తిక సమాజం రాష్ట్ర అధ్యక్షుడు ఉప్పులేటి నరేశ్ పేర్కొన్నారు. మండల కేంద్రంలోని కస్తూర్బాలో మంగళవారం మూఢనమ్మకాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ప్రిన్సిపాల్ రజిత, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఉరేసుకొని వివాహిత ఆత్మహత్య

మల్యాల, ఆగస్టు 13: మండల కేంద్రానికి చెందిన గుండేటి లావణ్య (32) మంగళవారం ఇంట్లో ఉరేసుకుంది. కుటుంబ సభ్యులు అంబులెన్స్‌లో జగిత్యాలలోని దవాఖానకు తరలించగా, మృతి చెందినట్లు వైద్యులు ధ్రువీకరించారు. లావణ్య ఆత్మహత్య చేసుకోవడానికి గల కారణాలు తెలియరాకపోగా, ఘటనా స్థలాన్ని మల్యాల పోలీసులు పరిశీలించారు.

ఐదుగురు విద్యార్థినులకు అస్వస్థత

- గొల్లపెల్లి మహాత్మా జ్యోతిబాపూలే గురుకులంలో ఘటన
- జగిత్యాల ఏరియా దవాఖానకు తరలింపు
- పెద్దాపూర్ ఘటన మరువకముందే మరోటి..
- ఆందోళనలో తల్లిదండ్రులు

దవాఖానలో చికిత్స పొందుతున్న విద్యార్థినులు శ్రావ్య, రిషిత, అన్విత

గొల్లపెల్లి, ఆగస్టు13: గొల్లపెల్లి మండల కేంద్రంలోని మహాత్మా జ్యోతిబాపూలే గురుకుల పాఠశాలలో ఐదుగురు విద్యార్థినులు అస్వస్థతకు గురయ్యారు. పెద్దాపూర్ గురుకుల పాఠశాలలో జరిగిన ఘటన మరువకముందే మరోసారి ఇలా జరుగడంతో విద్యార్థినుల తల్లిదండ్రులు ఆందోళనకు గురయ్యారు. వివరాల్లోకి వెళ్తే.. జగిత్యాల జిల్లా గొల్లపెల్లి మండల కేంద్రంలోని మహాత్మా జ్యోతిబా పూలే గురుకుల పాఠశాల హాస్టల్‌లో మంగళవారం మధ్యాహ్నం పెద్దపల్లి జిల్లా ధర్మాజీపేటకు చెందిన అన్విత (తొ